క్లుప్తంగా

భానుడి భగభగలు



చాట్రాయి: మండుతున్న ఎండలకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉదయం 10 గంటలకే వేడి గాలులు వీస్తుండటంతో ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటలు దాటితే రోడ్లపై జన సంచారం, వాహనాల రాకపోకలు కనిపించడంలేదు. సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. శీతల పానీయాలు, కొబ్బరి బొండాల వ్యాపారం జోరుగా సాగుతోంది. సూర్యుడు ఏప్రిల్‌లోనే ప్రతాపం చూపించడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేరాలకు పాల్పడితే జైలుకే

తిరువూరు: పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలని, ఏవైనా అల్లర్లు, గొడవలకు పాల్పడినా, నేరాలు చేసినా జైలుకు వెళ్లవలసి వస్తుందని తిరువూరు ఎస్‌ఐ సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. పాత నేరస్తులపై నిఘా ఉంటుందని, ఏదైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీటు తెరుస్తామని హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పాత నేరస్తులు పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లతో ఆరోగ్య సంరక్షణ



తిరువూరు: ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామంతో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు వల్లభనేని రవీంద్ర అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తిరువూరు నాగార్జున కాలేజీలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రవీంద్ర మాట్లాడుతూ జంక్ ఫుడ్స్ జోలికి పోవద్దని, నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోవద్దని సూచించారు. తాజా కాయగూరలు, పండ్లు ఎక్కువగా తినాలని, నిత్యం ఉదయపు నడక లేదా వ్యాయామంతో మంచి ప్రయోజనాలున్నాయని చెప్పారు. జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, స్థానిక ప్రతినిధులు రాంప్రదీప్, హరికృష్ణ, ఎన్జీవో అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎం. ప్రకాష్ బాబు, నాగార్జున కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు పాల్గొన్నారు.

వరి గడ్డివామి దగ్ధం



చాట్రాయి: ప్రమాదవశాత్తూ వరి గడ్డి వాముకు నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమైంది. మండలంలోని తుమ్మగూడెం గ్రామానికి చెందిన పానుగంటి మంగయ్య, బొట్ల సత్యనారాయణలకు చెందిన వరిగడ్డి వాములకు ఆదివారం మధ్యాహ్నం ప్రమాద వశాత్తు నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న విస్సన్నపేట అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఐదు ఎకరాల్లోని వరిగడ్డి కాలిపోవడంతో సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

భూ సంప్రోక్షణ కుంకుమ పూజ



కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండ రామాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు భూ సంప్రోక్షణ కుంకుమ పూజా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని వ్యవసాయ భూముల్లోని మట్టిని సేకరించి స్వామివారి ఆలయంలో కుంకుమ పూజ చేశారు. నూతన క్రోధి సంవత్సరంలో వ్యవసాయం, పాడి పంటలు విరివిగా పండాలని పూజలు జరిపారు. స్వామి సన్నిధిలో పూజలు చేసిన మట్టిని ఉగాది పండుగ రోజున తమ వ్యవసాయ భూముల్లో రైతులు చల్లుకోవడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ రైతులు లక్ష్మయ్య, రాజారావు తెలిపారు. రాష్ట్ర సంయోజక్ తిరుపతయ్య, రైతులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ఎ.కొండూరు: బాలాజీ అనాథ, నిరాశ్రయ నిరుపేదల సేవా సంస్థ మధురానగర్ విజయవాడ వారిచే చీమలపాడు గ్రామంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు బొప్పిన మహినాథ్ చౌదరి మాట్లాడుతూ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు వివరించారు. ట్రస్ట్ అధ్యక్షుడు భాస్కరరావు, సెక్రటరీ బి. వెంకట నారాయణ, రాజు పాల్గొన్నారు.

ఆసరాతో అభివృద్ధి వైపు అడుగులు

- స్వయం ఉపాధితో మహిళల జీవితాల్లో వెలుగులు
- నూజివీడు నియోజకవర్గంలో 59,574 మందికి లబ్ధి
- నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు రూ.214 కోట్లు జమ

నూజివీడు: అధికారంలోకి వస్తే డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చి కూడా రుణమాఫీ చేయకుండా నిలువునా మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని చెప్పి ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ (వైఎస్సార్ ఆసరా) చేసి చూపించి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు ప్రసరిస్తున్నాయి. 2019 ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏప్రిల్ 11, 2019 వరకు డ్వాక్రా సంఘాలకు బ్యాంకులలో పెండింగ్‌లో ఉన్న రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 58 నెలల్లో నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నిధులను డ్వాక్రా సంఘాలకు విడుదల చేసి మహిళలకు తోడ్పాటుగా నిలిచారు. దీంతో నిరుపేద మహిళలకు ఆర్థిక సాయం అందుతోంది. మహిళలు అధిక వడ్డీ రేటుకు ప్రైవేటు వ్యాపారుల వద్ద రుణం తీసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. ఈ నగదుతో చిన్నచిన్న కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నారు. ఇచ్చిన హామీని అమలు చేసి చూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల తాము విధేయతగా ఉంటామని మహిళలు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు.



డ్వాక్రా మహిళలు

నాలుగు విడతల్లో రూ.214 కోట్లు జమ

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు నాలుగు విడతల్లో 5,570 గ్రూపులకు చెందిన 59,574 మంది సభ్యులకు రూ.214 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో చిన్న చిన్న అవసరాలను తీర్చుకోవడం, పాడి గేదెలను కొనుగోలు చేసి పాల ఉత్పత్తి ద్వారా రోజువారీ ఆదాయం సమకూర్చుకోవడం, కొందరు చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. రుణమాఫీతో పాటు సున్నావడ్డీ డబ్బులు కూడా క్రమం తప్పకుండా సమయానికి జమ చేస్తుండటంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలం	గ్రూపులు	లబ్ధిపొందిన సభ్యులు	విడుదలైన మొత్తం
నూజివీడు టౌన్	662	6,385	రూ.27.16 కోట్లు
నూజివీడు	1,527	15,967	రూ.61.96 కోట్లు
ఆగిరిపల్లి	1,237	12,734	రూ.50.24 కోట్లు
ముసునూరు	1,225	12,605	రూ.39.24 కోట్లు
చాట్రాయి	1,119	11,883	రూ.35.60 కోట్లు
	5,770	59,574	రూ.214.00 కోట్లు

మా గ్రూపునకు రూ.5.84 లక్షలు జమయ్యాయి



మాది సాయిరామ్ మహిళా సంఘం. మా గ్రూపునకు నాలుగు విడతలుగా రూ.5.84 లక్షలను ప్రభుత్వం జమచేసింది. మా గ్రూపులో ఉన్న పది మందికి ఒక్కొక్కరికి రూ.58,400 జమయ్యాయి. వీటితో తాము కుటుంబ అవసరాలను తీర్చుకుంటున్నాము. వడ్డీ మాఫీ కావడంతో గ్రూపులన్నింటిని చక్కగా నిర్వహించుకుంటున్నాము.

– నాయుడు మధులత, నూజివీడు

నాకు రూ. 60 వేల రుణమాఫీ జరిగింది



శ్రీసాయి మహిళా సంఘంలో సభ్యురాలిగా ఉన్నా. నాకు నాలుగు విడతల్లో రూ. 60 వేలు రుణమాఫీ జరగగా, మా గ్రూపునకు రూ.6 లక్షల రుణమాఫీ జరిగింది. ఈ డబ్బులతో పాల వ్యాపారం చేసుకుంటున్నా. అలాగే సున్నా వడ్డీ కింద రూ. 20 వేలు వచ్చాయి. అంతేగాకుండా ఈ నాలుగేళ్లలో అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన వచ్చాయి. నా భర్త రెండు సార్లు జగనన్న తోడు కింద రూ.10 వేల రుణం తీసుకుని ఆకుకూరల వ్యాపారం చేసుకుంటున్నాం.

– కేమిశెట్టి ఉదయశ్రీ, నూజివీడు

అండగా ఉంటాం.. ఆదరించండి

- ఎంపీ కేశినేని నాని, తిరుపతిరావు
- వైఎస్సార్ కాలనీలో పార్టీ కార్యాలయం ప్రారంభం

భవానీపురం(విజయవాడపశ్చిమ): గడిచిన ఐదేళ్లలో ఒక్క సారికూడా ఈ కాలనీకి వచ్చి ప్రజల సమస్యలు పట్టించుకోని పెత్తందారు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కావాలా.. లేదా పిలిస్తే వచ్చి సమస్యలను పరిష్కరించే పేదవాడు సర్నాల తిరుపతిరావు కావాలా..ఆలోచించి మీ ఓటు ద్వారా ఎన్నుకోవాలని విజయవాడ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) కోరారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన మైలవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుతో కలిసి ఆదివారం ప్రారంభించారు. కాలనీలో కొద్దిసేపు ఎన్నికల ప్రచార వాహనంపై రోడ్ షోలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యువత ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో కేశినేని, సర్నాల పాల్గొని యువకులను ఉత్సాహపరిచారు. ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ మీ అందరిలో ఒకడైన తిరుపతిరావు మీకు అందుబాటులో ఉంటారని, కాలనీలో తాగునీటి సమస్య వచ్చినప్పుడు పిలిస్తే వచ్చి సమస్యను పరిష్కరించడమే అందుకు నిదర్శనమని చెప్పారు.

జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం చారిత్రాత్మక అవసరం

తిరుపతిరావు మాట్లాడుతూ పేదలు, సామాన్యులు అభివృద్ధి చెందాలన్నా..యువత భవిష్యత్ బాగుపడాలన్నా వైఎస్ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం చారిత్రాత్మక అవసరమని అన్నారు. ప్రజలను మభ్యపెట్టే చంద్రబాబు అండ్ కో కూటమి దుర్మార్గపు ఆలోచనలను తిప్పి కొట్టేలా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి జగనన్న ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ కె. సువర్ణరాజు, వైస్ ఎంపీపీ వేమూరి సురేష్, మైలవరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బయ్యారపు రవికిషోర్, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

గొల్లపూడి దళితవాడలో సర్నాల ప్రచారం

భవానీపురం(విజయవాడపశ్చిమ): విలువలు, విశ్వసనీయతతో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోమారు పట్టం కట్టాలని మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజ్ఞప్తి చేశారు. గొల్లపూడి మైలురాయి సెంటర్‌లోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళితవాడలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఇబ్బంది ఎదురైనా తనకు తెలియ పరిస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్ కాలనీలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేశినేని నాని, సర్నాల తిరుపతిరావు

పేదల సంక్షేమం వైఎస్సార్ సీపీకే సాధ్యం

తిరువూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి స్వామిదాసు

తిరువూరు: పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని తిరువూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. తిరువూరు 15వ వార్డులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన, విద్యా కానుక, అమ్మ ఒడి, చేయూత తదితర పథకాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని, అందరికీ పక్కా గృహాలు సమకూర్చాలనే ధ్యేయంతో జగనన్న కాలనీలను ప్రభుత్వం నిర్మిస్తోందని స్వామిదాసు చెప్పారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన పేదలందరికీ రాజకీయాలకతీతంగా పథకాలు అందుతున్నందున వైఎస్సార్ సీపీని బలపరచాలని కోరారు. ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు రేగళ్ల మోహన్‌రెడ్డి, నగర పంచాయతీ కౌన్సిలర్లు మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు, పరసా శ్రీనివాసరావు, ఇనపనూరి చిన్నారి, తంగిరాల వెంకటరెడ్డి, నాయకులు తాళ్లూరి నవీన్‌కుమార్, గజ్జల సీతారామారావు, నల్లబోతుల సీతారావమ్మ, గుంటూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



తిరువూరు 15వ వార్డులో ప్రచారం చేస్తున్న స్వామిదాసు



తిరువూరు 2వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సుధారాణి

స్థానికుడైన స్వామిదాసును గెలిపించండి

తిరువూరు: స్థానికుడైన నల్లగట్ల స్వామిదాసును రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ నల్లగట్ల సుధారాణి కోరారు. తిరువూరు రెండో వార్డులో ఆదివారం స్వామిదాసు గెలుపును కాంక్షిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరికీ అందుబాటులో ఉండే స్వామిదాసుకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, నాయకులు చలమాల సత్యనారాయణ, వెలుగోటి ఆదినారాయణ, వార్డు కౌన్సిలర్లు పరసా సత్యనారాయణ, చంటి పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

నల్లగట్ల స్వామిదాసు

నరసాపురం(విస్సన్నపేట): నరసాపురం గ్రామంలో పేద ఎస్సీ రైతులు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు సాగునీరు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. ఆదివారం మండలంలోని నరసాపురం ఎస్సీవాడకు వచ్చిన స్వామిదాసుకు పేద ఎస్సీ రైతులు తాము చాలా ఏళ్లుగా సాగు చేసేకుంటున్న భూమికి సాగునీటి వసతి కల్పించాలని, భూమిపై పూర్తి హక్కు కల్పించాలని కోరారు. స్పందించిన స్వామిదాసు రైతులు సాగు చేసుకుంటున్న భూమిని పరిశీలించారు. దివంగత మాజీ మంత్రి కోనేరు రంగారావు హయాంలో ఎస్సీలు సాగు చేసుకుంటున్న భూమిలో 1993లో జిల్లా భూగర్భ జల శాఖ సౌజన్యంతో మూడు గొట్టం బావులు ఏర్పాటు చేశారన్నారు.

బావులు ఎండిపోయి సాగు నీరు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతులు చెప్పారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత వచ్చేది మరలా జగనన్న ప్రభుత్వమేనని, అప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు, సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానని స్వామిదాసు రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, విస్సన్నపేట, తిరువూరు జెడ్పీటీసీలు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, యరమల రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ పి. మారేశు, కేడీసీసీబీ డైరెక్టర్ భూక్యా రాణి, మాజీ సొసైటీ అధ్యక్షుడు అల్లు గణపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, సచివాలయ మండల కన్వీనర్ అనుమోలు శివబాజీ, నాయకులు పాల్గొన్నారు.



భూములు పరిశీలించి మాట్లాడుతున్న స్వామిదాసు

పేదవాడి ఆర్థికాభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

సర్నాల తిరుపతిరావు

పుల్లూరు(మైలవరం): పేదవాడి ఆర్థికాభ్యున్నతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మైలవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు అన్నారు. మైలవరం మండలం మంగాపురం గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతిరావు మాట్లాడుతూ యువత భవిష్యత్ బాగుండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని, అప్పుడే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతిని అడ్డుకునే చంద్రబాబు దుష్ట ఆలోచనలను తిప్పికొట్టే విధంగా 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలిపొందేలా దీవించాలని అమ్మవారిని కోరుకున్నామని చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న సర్నాల తిరుపతిరావు

క్రికెట్ విజేత ఎస్‌ఏ పేట-బీ టీం



కొర్లగుంట(ముసునూరు): పల్లె ప్రాంతాల్లో క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయమని, యువతకు స్ఫూర్తిదాయకమని కొర్లగుంట సొసైటీ అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు అన్నారు. 15 రోజులుగా కొర్లగుంట శివారు సింహాద్రి అప్పారావుపేట (ఎస్.ఏ.పేట)లో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ నక్కనబోయిన సత్యనారాయణతో కలిసి విజేత టీంలకు నగదు బహుమతులు అందజేశారు. ఆదివారం ఎస్.ఏ.పేట-బీ టీమ్, ఎస్.ఏ.పేట-ఏ టీమ్ మధ్య ఫైనల్ పోరు హోరాహోరీగా సాగింది. పోటీల్లో ఎస్.ఏ.పేట బీ టీం ప్రథమ స్థానం సాధించగా, ఎస్.ఏ.పేట-ఏ టీం ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

నూజివీడు: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకులు మేకా వేణుగోపాల అప్పారావు (చంటినాయన) అన్నారు. హనుమాన్‌జంక్షన్ రోడ్డులోని కొత్వాల్ మసీదు, తుక్కులూరు మసీదులలో ఆదివారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లింలతో కలిసి మసీదులలో నమాజు చేసి ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. పరమత సహనం అనేది ప్రతి భారతీయుడిలో అంతర్భాగంగా ఉంటుందన్నారు. హిందూ, ముస్లిం భాయిభాయి అని అన్నారు. వైఎస్సార్ సీపీ ముస్లిం మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ యూనస్‌పాషా (గబ్బర్), కౌన్సిలర్ మీర్ అంజాద్‌అలీ, ముస్లిం నాయకులు షేక్ మున్నీ, షేక్ మస్తాన్, షేక్ బాషా, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్ తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో భోజనం వడ్డిస్తున్న చంటినాయన

రమణక్కపేటలో ఓటర్లకు అవగాహన

ముసునూరు: ఓటు హక్కు సక్రమ వినియోగానికి అందరూ సహకరించాలని నూజివీడు డీఎస్పీ గోలి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఎస్‌ఐ పి.వాసు ఆధ్వర్యంలో అతి సమస్యాత్మక గ్రామం రమణక్కపేటలో పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన పరిశీలించి, ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అని, ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అలజడులు, ఘర్షణలు లేకుండా ఓటర్లందరూ సజావుగా ఓటు హక్కు వినియోగించుకునేలా సహకరించాలన్నారు. నూజివీడు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అతి సమస్యాత్మక, సమస్యాత్మక, సాధారణ గ్రామాలను గుర్తించి ఎన్నికలు సజావుగా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ నాగఫణిభూషణరావు, పోలీసు సిబ్బంది, స్థానిక పెద్దలు కరంచంద్ గాంధీ, ఉప్పె రామకృష్ణ, నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు దినం కావడంతోపాటు పలు శుభకార్యాలు ఉండటంతో అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలు కిక్కిరిశాయి. వేకువజాము నుంచే భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు మధ్యాహ్న సమయంతో మునేరు అవతల మామిడి తోటల్లో సేదతీరారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విజయవాడ మొగల్రాజపురం సున్నపుబట్టీల సెంటర్‌లోని ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి నూతన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆర్యవైశ్యులంతా వచ్చే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని కోరారు. చింతామణి నాటకాన్ని ప్రదర్శించకుండా నిషేధించామని, రాష్ట్ర ప్రజలు అడగకుండానే వారి సంక్షేమానికి ఏమి కావాలో గుర్తించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని చెప్పారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి రూ.50 కోట్లు కేటాయించారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో సభ్యులుగా కూడా ఆర్యవైశ్యులను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారని చెప్పారు. నెల్లూరు జిల్లాకు పొట్టిశ్రీరాములు జిల్లాగా పేరుపెట్టారన్నారు. ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆర్యవైశ్యులు అండగా ఉండాలని చెప్పారు. సంఘం అధ్యక్షుడిగా గడ్డం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కూసుమంచి వెంకట లక్ష్మి, కోశాధికారిగా సోము రమేష్, యువజన విభాగం అధ్యక్షుడిగా కనిగళ్ల అరుణ్ సంపత్, కార్యదర్శిగా చీమకుర్తి శంకర్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా మారం రోజా రాణి, ప్రధాన కార్యదర్శి దేసు రాజ్యలక్ష్మి, సేవాదళ్ కమిటీ అధ్యక్షుడు బొగ్గరపు వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సింహాద్రి గోపి, ఆయా సంఘాల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు హాజరయ్యారు.

భక్తిశ్రద్ధలతో షహీద్ బాబా దర్గా ఉరుసు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లి ఖిల్లా వద్ద గల ప్రాచీన హజ్రత్ సయ్యద్ గాలీబ్ షహీద్ బాబా 436వ ఉరుసు మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సూఫీ మతగురువు మహ్మద్ అల్తాఫ్ రజా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బాబాకు ప్రత్యేక చాదర్ సమర్పించి మానవాళి శ్రేయస్సు కోసం ప్రత్యేక నమాజ్ చేశారు. గంధం మహోత్సవం కొండపల్లి వీధుల్లో వైభవంగా జరిగింది.

కోడిపందేల శిబిరంపై దాడి : ఇద్దరి అరెస్టు

రమణక్కపేట(ముసునూరు): కోడిపందేల శిబిరంపై దాడి చేసి, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఐ పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రమణక్కపేటలో దశ దిన కర్మ జరుగుతున్న ఇంటి వద్ద నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై సిబ్బందితో కలిసి ఎస్‌ఐ దాడి చేశారు. చింతలపూడి మండలం కొవ్వూరిగూడెంకు చెందిన కొవ్వూరి వెంకటేశ్వరరావు(34), ఎర్రంపల్లికి చెందిన తట్టికోళ్ల శ్రీను (25)ను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ.2,000 నగదు, కోడిపుంజు, 20 కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. వీరిని సోమవారం నూజివీడు కోర్టుకు తరలించనున్నట్లు ఆయన చెప్పారు.